ఆంధ్రజ్యోతి
జగిత్యాల
జిల్లా వార్తలు 3★★
బుధవారం 18 సెప్టెంబరు 2024

తెలంగాణ అస్థిత్వాన్ని తాకట్టు పెట్టిన ఘనుడు రేవంత్ రెడ్డి

జడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత

జగిత్యాల క్రైం ,సెప్టెంబరు 17 :తెలంగాణ అస్థిత్వాన్ని ఢిల్లీకి తాకట్టు పెట్టిన ఘనుడు రేవంత్‌రెడ్డి అని జగిత్యాల జడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత విమర్శించారు. సచి వాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్టించాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ జడ్పీ చైర్ పర్సన్ వసంత ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి నాయకులతో కలిసి క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దేవేందర్ నాయక్, ఆవారి శివకేసరి బాబు, నాయకులు రాజలింగం, వొళ్లెం మల్లేశం, తుమ్మ గంగాధర్, స్పందన, ఆసీఫ్, మల్లేష్, వేణు, ఆనంద్ రావు, గంగా రెడ్డి, శ్రీనివాస్, చాంద్ పాష ఉన్నారు.

వినాయకుడి వద్ద మహిళకు పూనకం

విశేష పూజలు నిర్వహించిన భక్తులు

జగిత్యాల క్రైం ,సెప్టెంబరు 17 : జిల్లా కేంద్రంలోని వాణి నగర్ ధర్మశాల ఆవరణలో త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద మంగళవారం భాగ్యలక్ష్మి అనే మహిళకు పూనకం వచ్చి నాట్యం చేసింది. వాణినగర్ ప్రాంతానికి చెందిన మహిళ మహా గణపతిని దర్శించుకుని ఒక్కసారిగా పూనకంతో ఊగిపోయింది. నాగుపాము మాదిరిగా నాట్యం చేయడంతో చూసిన భక్తులు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సదరు మహిళతో భక్తులు మాట్లాడగా నాగదేవత మహిమతోనే ఇలా చేశానంటూ సమాధానమిచ్చింది. ఇదే వినాయకుడి వద్ద సోమవారం నాగుపాము కనిపించడం, మంగళవారం మహిళ పూనకంతో నాట్యం చేయడంతో భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి మహా గణపతిని దర్శించుకుని పూజలు చేశారు.

గుండె పోటుతో ఎస్పీ జిల్లా కన్వీనర్ మృతి

కోరుట్ల, సెప్టెంబరు 17 : సమాజీ వాదీ పార్టీ జిల్లా కన్వీనర్ రశీద్ ఖాన్ మంగళ వారం ఉదయం గుండె పోటుతో మృతి చెందారు. రశీద్ ఖాన్ కోరుట్ల పట్టణంలో చిరువ్యాపారాలు చేస్తుంటాడు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సమాజ్ వాదీ పార్టీ జిల్లా కన్వీనర్‌గా నియమితుడయ్యాడు. రెండు పర్యాయాలు అసెంబ్లీ ఎన్నికలలో సమాజీవాది పార్టీ అభ్యర్థిగా బరిలో దిగి పోటీ చేసాడు. రశీద్ ఖాన్ గుండె పోటుతో మృతి చెందడంతో అజీపుర కాలనీలో విషాదం నిండింది.


ధర్మపురిలో జాతీయ జెండా ఎగుర వేస్తున్న ప్రభుత్వ విప్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్


మహాత్ముల చిత్రపటాలకు నివాళులు అర్పిస్తున్న కలెక్టర్


మాట్లాడుతున్న లక్ష్మణ్ కుమార్

సీఎం కృషితో జిల్లా అభివృద్ధి

● ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషితో జిల్లా సర్వతో ముఖా భివృద్ధి జరుగుతుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన వేడు కలకు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపాన, జండా వందన సమర్పణ చేశారు. కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చిన లక్ష్మణ్ కుమార్‌కు పోలీసులు గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమా వేశంలో జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలను ద్దేశించి ఆయన ప్రసంగించారు. నిజాం చెర నుంచి విముక్తి పొంది అఖండ భారత్‌లో తెలంగాణ విలీనమైన సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా మహాలక్ష్మీ పథకం కింద జిల్లాలో 2,20,74,541 మంది మహిళలు ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారని, దీని ద్వారా మహిళలకు రూ. 88,63,36,000 లబ్ధి చేకూరుందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద సహాయాన్ని రూ. 10 లక్షలకు పెంచామని, ఈ పథకం వల్ల జిల్లాలో 13,995 మంది పేదలకు ఉచి త చికిత్స అందించామని, రూ. 500లకు గ్యాస్ సిలెండర్ పంపిణీ ద్వారా జిల్లాలో 2,89,725 కుటుంబాలకు లబ్ధి చేకూరిందన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు ఇప్పటి వరకు రూ. 7.25 కోట్లు సబ్సిడీని చెల్లించిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా జిల్లాలో ప్రతీ నియోజకవర్గంలో కనీసం 3,500 ఇండ్ల చొప్పున నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, రైతన్నలకు రూ. 2లక్షల రుణమాఫీ కార్యక్రమం కింద జిల్లాలో 58,852 మంది రైతుల ఖాతాలలో రుణమాఫీ డబ్బులు జమ చేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, కలెక్టర్ సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్లు రాంబాబు, గౌతమ్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, ప్రజా ప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లాస్థాయి అధికారులు, పాల్గొన్నారు.

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాల యంలో, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ సత్యప్రసాద్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ నేతల చిత్రపటాల వద్ద నివాళులు అర్పించడం, జాతీయ గీతాలాపన, రాష్ట్రీయ గీతాలాపాన, జాతీయ పతాకానికి వందన సమర్పణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్లు రాంబాబు, గౌతమ్ రెడ్డి పాల్గొన్నారు.

ధర్మపురి: ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన కొనసాగుతుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళ వారం రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఎగుర వేశారు. ఎలాంటి అవకతవకలు లేకుండా రేషన్ కార్డులను జారీ చేస్తామన్నారు. ధర్మపురి పట్టణంలో, మండలంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాను ఎగుర వేశారు. చైర్‌పర్సన్ సంగి సత్యమ్మ, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి జెండాను ఎగుర వేశారు. తహసీల్దార్ కృష్ణచైతన్య, మండల పరిషత్‌లో ఏడీఏ రాంచందర్, ఏఎంసీలో కార్యదర్శి భూమయ్య, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ రవి, నేరెళ్ల పీహెచ్‌సీలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్, సీఐ రాంనర్సింహారెడ్డి, ఎక్సైజ్ స్టేషన్‌లో సీఐ మహేందర్‌సింగ్, ఆఫీస్‌లో ఎఫ్ఆర్ వో శ్రీనాథ్ జెండాను ఎగుర వేశారు. అలాగే పలు ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, మండల ఉపాధ్యక్షులు రాజేష్, కౌన్సిలర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంట సుధా కర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ పాల్గొన్నారు.

గణపయ్యకు ఘన వీడ్కోలు

● రెండో రోజు ఘనంగా నిమజ్జన వేడుకలు ● పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

జగిత్యాల క్రైం, సెప్టెంబరు 17 : జై భోలో గణేష్ మహారాజ్‌కి జై గణ పయ్యా.. వెళ్లి రావయ్యా.. అంటూ భక్తులు గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు. వినాయక నిమజ్జన వేడుకలను రెండవ రోజు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. టవర్, చింతకుంట చెరువు ప్రాంతా లు భక్త జనంతో కిటకిటలాడాయి. కలెక్టర్ సత్యప్రసాద్ తో పాటు ఎస్పీ అశోక్‌కుమార్, బల్దియా చైర్‌పర్సన్ అడువాల జ్యోతి చింతకుంట చెరువువద్ద నిమజ్జన వేడుకలను పరిశీలించారు. తెల్లవారుజాము వరకు నిమజ్జన వేడు కలు కొనసాగాయి. ఎస్పీ ఆధ్వర్యంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు బందోబస్తు నిర్వ హించారు.

ధర్మపురిలో వైభవంగా...

ధర్మపురి: ధర్మపురిలో వినాయక నిమజ్జనం వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వినాయక విగ్రహాలకు భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు జరిపారు. అనంతరం విగ్రహాలను గోదావరి నది వ రకు శోభా యాత్ర నిర్వహించి గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. రాయపట్నం గోదావరి నదిలో ఉమ్మడి జిల్లాల నుంచి విగ్రహాలను తీసుకొచ్చి నిమజ్జనం చేశారు.

● ధర్మపురి నందిచౌక్, ఇసుక స్తంభం వద్ద మున్సిపాలిటీ, వీహెచ్‌పీ ఆధ్వర్యంలో వేర్వేరుగా స్వాగత వేదికలు ఏర్పాటు చేసి హిందూ సాంప్రదాయ పద్ధతిలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్యమ్మ, వైస్‌చైర్మన్ ఇందారపు రామయ్య, కౌన్సిలర్లు, వీహెచ్‌పీ నాయకులు స్వాగతం పలికారు. గణనాథుడికి పూజలు చేసి వీడ్కోలు పలికారు. సీఐ రాంనర్సింహారెడ్డి పర్యవేక్షణలో బందోబస్తు చర్యలు చేపట్టారు.

కోరుట్లలో ఘనంగా భారీ బందోబస్తు

కోరుట్ల : కోరుట్ల పట్టణంలో ఘనంగా వినాయకుల నిమజ్జనోత్సవం జరిగింది. కోరుట్లలో విగ్రహాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, మెట్‌పల్లి ఆర్‌డీవో, కోరుట్ల ఇన్‌చార్జి శ్రీనివాస్‌లు, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య-అనిల్‌లు జెండా ఊపి ప్రారంభించారు. వినాయక విగ్రహాలను శోభయాత్రగా తీసుకెళ్లి పట్టణ శివారులోని వాగులో నిమ జ్జనం చేశారు. మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో కోరుట్ల, మెట్‌పల్లి సీఐలు సురేష్‌బాబు, నిరంజన్‌రెడ్డి, ఎస్ఐలు బందోబస్తు నిర్వహించారు.

● మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహుమతి పంపిణీ కార్యక్రమంలో గణపతులను ఉత్సవ కమిటీ సభ్యులు ఎంపిక చేయగా వాటికి బహుమతులు పంపిణీ చేశారు. మొదటి బహుమతి స్నేహశీల యూత్, రెండవ బహుమతి యువసేన లయన్స్, మూడవ బహుమతి నవతరం యూత్ కన్సలేషన్ బహుమతి పద్మశాలి సంఘానికి దక్కింది. సంస్కృతి సంప్రదాయ పద్ధతిలో గణపతి నిమజ్జనోత్సవం నిర్వహించిన మహిళలను ఎస్పీ అశోక్‌కుమార్ అభినందించారు. పట్టణంలోని గణపతి నవరాత్రి ఉత్సవాలను పరిశీలించడానికి విచ్చేసిన అశోక్ కుమార్ పట్టణ శివారులోని వాగు ప్రాంతంలో ఏర్పాటు చేసిన గణపతి నిమజ్జనం ఘట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ మహి ళలు నిర్వహిస్తున్న నిమజ్జనోత్సవంను చూసి వారి అభినందించారు. పోలీసు అధికారులకు పలుసూచలను చేసి జాగ్రత్తలను వివరించారు. అనంతరం కలెక్టర్ పట్టణంలో జరుగుతున్న గణపతి నిమజ్జనోత్సవాలను పరిశీలించారు.


కోరుట్లలో నిమజ్జనం


కోరుట్లలో నిమజ్జనం ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే


ధర్మపురిలో నిమజ్జనం చేస్తున్న భక్తులు


జగిత్యాలలో గణపయ్య నిమజ్జనం

గల్ఫ్ కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటాం

● ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



ఆది శ్రీనివాస్‌ను కలిసిన గల్ఫ్ కార్మిక సంఘాల నాయకులు

వేములవాడ, సెప్టెంబర్ 17 : జీవనోపాధి కోసం రాష్ట్రం నుంచి గల్ఫ్ దేశాలకు వలస వెళ్లి వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో విలేకరు లతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచి గల్ఫ్ కార్మికుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కారం కోసం వివిధ దశలలో చర్చలు జరిపామన్నారు. గల్ఫ్ బోర్డు ఏర్పాటు, ఎన్నారై పాలసీ అమలుపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఈ నెల 14వ తేదీన హైదరాబాదులో పలువురు శాసనసభ్యులు, గల్ఫ్ కార్మిక సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నివేదించగా, ముఖ్య మంత్రి వెంటనే స్పందించి గల్ఫ్ సంక్షేమం కోసం నాలుగు అంశాలను అమలు చేస్తూ వెను వెంటనే జీవో విడుదల చేశారన్నారు. 2023 డిసెంబర్ 7వ తేదీ నుంచి ఏ కారణం చేతనైనా గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలి పారు. గల్ఫ్ కార్మికుల సమస్యలను విని పరిష్కరించేందుకు హైదరాబాద్ ప్రజాభవన్‌లో ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేస్తామని, గురుకుల పాఠశాలు, కళాశాలలో గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. గల్ఫ్‌లో మృతి చెందిన వేములవాడ నియోజకవర్గ పరిధిలోని ఇద్దరు కార్మికులకు 5 లక్షల రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించామన్నారు. టీఆర్ఎస్ నాయకులు గల్ఫ్ కార్మికులను మోసం చేశారన్నారు. గల్ఫ్ కార్మిక సంఘం నాయకులు మంగళవారం వేములవాడ పట్టణంలోని క్యాంపు కార్యాల యంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలసి ధన్యవాదాలు తెలిపారు.

న్యూస్ బాక్స్

శ్రీరాంసాగర్‌కు స్వల్పంగా వరద

జగిత్యాల, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): శ్రీరాం సాగర్ ప్రాజెక్టులోకి మంగళవారం వరద నీరు స్వల్పంగా వస్తోంది. ఎస్సారెస్పీలోకి 10,465 క్యూ సెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులో ప్రస్తుతం 80.501 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మిషన్ భగీరథ, సాగు నీటి కాలువలు, ఇతర అవసరాలకు ప్రాజెక్టు నుంచి 10,465 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

27లోగా బీఎడ్ పరీక్ష ఫీజు చెల్లించాలి

గణేశ్‌నగర్, సెప్టెంబరు 17: ఎస్‌యూ పరిధిలోని బీఎడ్ రెండో సెమిస్టర్ విద్యార్థులు, ఎంఎడ్ రెండో, నాలుగో సెమిస్టర్ విద్యార్థులు ఈనెల 27లోగా పరీక్ష రుసుం చెల్లించాలని పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎస్‌వీ శ్రీ రంగప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 500 రూపాయల అపరాధ రుసుంతో అక్టోబర్ ఒకటో తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. పరీక్షలను అక్టోబరులో నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు.

చెట్లు నరికిన వ్యక్తికి జరిమానా

- ఫీల్డ్ అసిస్టెంట్‌కు మెమో

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 17 : మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనంలో చెట్ల నరికివేతపై ఎంపీడీవో సత్తయ్య మంగళవారం విచారణ చేపట్టారు. చెట్లను నరికివేసిన వ్యక్తిని గుర్తించి వేయి రూపాయల జరిమానా విధించారు. విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఫీల్డ్ అసిస్టెంట్ నరేశ్‌కు మెమో జారీ చేశారు. నాటిన మొక్కలను కాపాడుకునేందుకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. చెట్లను నరికి వేస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో సత్తయ్య హెచ్చరించారు. ఎంపీవో రాజు, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

కలప చెట్లు నరికివేత

- పట్టుకున్న అటవీ శాఖ అధికారులు

ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు17 : మండలంలోని వేములకుర్తి గ్రామ శివారులో అక్రమంగా టేకు చెట్లు నరుకుతున్న వేములకుర్తి గ్రామానికి చెందిన వ్యక్తిని మంగళవారం ఇబ్రహీంపట్నం ఎఫ్‌ఎస్‌వో చైతన్యశ్రీ పట్టుకున్నారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గ్రామ శివారులోని రామాలయం సమీపంలో నాలుగు టేకుచెట్లను కొట్టివేస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. అతడి వద్ద నుంచి కలప దుంగలను స్వాధీనం చేసుకుని సీజ్ చేసి వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఆమె పెర్కొన్నారు.అక్రమంగా కలప తరలించిన, నరికేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఫలించిన ఆశలు

- గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5లక్షల పరిహారం
- సమస్యలపై అధ్యయనానికి సలహా కమిటీ
- ప్రజాభవన్‌లో ప్రవాసీ ప్రజావాణి



సిరిసిల్ల క్రైం, సెప్టెంబరు 17 : గల్ఫ్ కార్మికుల ఆశలు ఫలించాయి. చాలా కాలంగా ఎదిరిచూస్తున్న ప్రవాస కార్మికుల సమస్యలకు దారిదొరికింది. గల్ఫ్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల మానిఫెస్టోలో ప్రకటించి నిరూపించింది. గల్ఫ్ కార్మికుల మృతుల కుటుంబాలకు రూ.5లక్షల పరిహారం అందించాలని, గల్ఫ్ కార్మికుల సమస్యలపై అధ్యయనానికి సలహా కమిటీ ఏర్పాటు చేయాలని, ప్రజాభవన్‌లో ప్రవాసీ ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటునకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. వీటితో పాటు గల్ఫ్ కార్మికుల విద్యార్థులకు గురుకుల విద్యాలయాల్లో సీట్ల కేటాయింపునకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన డిసెంబరు 7, 2023నుంచి గల్ఫ్‌లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ. 5లక్షల పరిహారం అందించనుంది. ఈ విధంగా

గల్ఫ్ కార్మికులకు తీరనున్న కష్టాలు

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ, జగిత్యాల, మెట్‌పల్లి, కోరుట్ల ప్రాంతాలకు చెందిన వేలాదిమంది యువత ఉపాధికోసం గల్ఫ్‌బాట పట్టారు. ఇందులో 75శాతం కార్మికులకు కష్టాలే నెలకొన్నాయి. మిగితా 25శాతం కార్మికులు గల్ఫ్ వెళ్లి మంచి ఫలితాలే సాధిస్తున్నారు. గల్ఫ్ కార్మికుల విద్యార్థులకు గురుకుల విద్యాలయాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించడంతో ప్రయోజనం చేకూరనుంది. గల్ఫ్ వెళ్లిన కార్మికుల్లో పనులు లేక వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నారు. వీరి సంక్షేమంకోసం ప్రభుత్వం తీసుకుంటు న్న నిర్ణయాలు ఎంతో ఉపయోగపడనుంది. గల్ఫ్‌దేశాల్లో ఉన్న కార్మికుల కష్టాలు, కన్నీళ్లు, బాధలు తీరే అవకాశం ఉంటుంది.

గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం చొరవచూపడంతో గల్ఫ్‌దేశాల్లో ప్రవాస కార్మికులు సంబరాలు జరుపుకుంటున్నారు. గల్ఫ్ కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెటారు. రాష్ట్రంలోని ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి గల్ఫ్ దేశాలకు వేలాది మంది కార్మికులు వెళ్లి జీవనోపాధి పొందుతున్నారు. ప్రధానంగా దుబాయ్, సౌదీ, కువైట్, బహ్రెయిన్, మస్కట్, ఖతర్, ఇరాక్ దేశాలకు వెళ్లిన ప్రవాస కార్మికులు అనేక కష్టాలు పడుతున్నారు. ప్రభుత్వం ఓ పాలసీని అమలులోకి తీసుకురావడంతో గత కొన్నేళ్లుగా గల్ఫ్ కార్మికులు పడుతున్న కష్టాలకు కొంత వెసులుబాటు లభించనుంది. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలు గల్ఫ్ కార్మికుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడి దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలోనే గల్ఫ్ కార్మికుల ప్రతినిధులతో సీఎం పలుమార్లు సమావేశమై చివరకు కార్యరూపం దాల్చారు. దీంతో గల్ఫ్‌లోని దుబాయ్, సౌదీ అరేబియా, కువైట్, మస్కట్, బెహరాన్, ఇరాక్ తదితర దేశాల్లో ఉన్న వేలాది మంది గల్ఫ్ కార్మికుల్లో ఆశలు చిగురించాయి.

ఏజెంట్ల మోసాలకు అడ్డుకట్ట

గల్ఫ్ కార్మికుల సమస్యల అధ్యయనానికి సలహా కమిటీ వేయాలని నిర్ణయించడంతో ఏజెంట్ల మోసాలను అరికట్టనున్నారు. ఏజెంట్ల చేతిలో అనేకమంది కార్మికులు మోసపోయి గల్ఫ్ దేశాల్లో జైలు పాలయ్యారు. విజిట్ వీసాపై వెళ్లి చిక్కుల్లో పడ్డారు. వందలాదిమంది అప్పులపాలై పలువురు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. దీంతో ఏజెంట్ల మోసాలపై ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేసే అవకాశం ఉంది. గల్ఫ్ దేశాల్లోని ఇండియన్ ఎంబసీల్లో హిందీ, ఇంగ్లీషు, తెలుగు మాట్లాడే అధికారులను నియమిస్తే కార్మికులకు ప్రయోజనం కలుగుతుందనే చర్చ ఉంది.

ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం

- హైడ్రాతో రాష్ట్ర వనరులను కాపాడుతాం
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

కరీంనగర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం కరీంనగర్ ఆర్‌అండ్ బీ గెస్ట్‌హౌజ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రుణమాఫీ చేయవద్దా, మహిళలకు ఉచిత ప్రయాణం వద్దా అంటూ ప్రతిపక్ష నాయకులను ప్రశ్నించారు. వీటి కోసమే రాష్ట్రం అప్పులు చేసేది అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వనరుల గురించి ప్రధాని మోదీకి తెలుసునని పేర్కొంటూ గత ప్రభుత్వం అప్పులు చేసి దుబారా చేశారని అన్నారు. ఈ ఐదేళ్లలో ఇచ్చిన ప్రతిహామీ అమలు చేస్తామన్నారు. హైడ్రా అనేది చెరువులు, వనరులు కాపాడడానికేనని, అక్రమంగా ఎవరు ఏ పనిచేసినా ఊరుకునేది లేదన్నారు. కొన్ని రాష్ట్రాలు తెలంగాణతో సహా అప్పుల్లో ఉన్నాయని ప్రధాని మోదీ చేసిన కామెంట్‌పై ఆయన స్పందిస్తూ బీజేపీ నేతగా మాట్లాడి ఉండవచ్చన్నారు. అనర్హత వేటుపై విలేకరులు అడిగిన


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

ప్రశ్నకు స్పందిస్తూ దీనిపై శాసనసభాపతి నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మాజీ ఎమ్మెల్యేలు పంపిణీ చేస్తే అధికారులపై చర్యలు తీసుకుంటామని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ప్రజాపాలనలో ప్రజల అవసరాలను తీర్చే ప్రభుత్వం మాదన్నారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను పూర్తి చేయలేదని విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కారుణ్య నియామకాలు పూర్తి చేయాలి


మంత్రి శ్రీధర్‌బాబుకు పుష్పగుచ్ఛం అందచేస్తున్న టీఎన్‌జీవో జిల్లా నాయకులు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 17: జిల్లా పరిషత్‌లో పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలు పూర్తి చేయాలని టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి కోరారు. మంగళవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు కారుణ్య నియామకాల అభ్యర్థులతో కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా పరిషత్‌లో కారుణ్య నియామకాలు గత 8 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. దీనిపై స్పందించిన మంత్రి వెంటనే సీఎంవో కార్యదర్శితో ఫోన్‌లో మాట్లాడారు. సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవో కార్యదర్శి సంగెం లక్ష్మణ్‌రావు, కోశాధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి, టీజీవో నాయకుడు మడిపెల్లి కాళీచరణ్, సర్దార్ హర్మిందర్‌సింగ్, రాజేశ్‌భరద్వాజ్, సుమంత్‌రావు, అఫ్జల్, నాల్గవతరగతి సంఘం జిల్లా అధ్యక్షుడు కోట రామస్వామి, నోముల రాహుల్‌రెడ్డి, భాగ్య, ఆదిత్యవర్ధన్, షెస్పాజ్, రఘురామ, నచికేతరెడ్డి, అజిత్, పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

నిజాం పాలనకు చరమగీతం పాడింది కమ్యూనిస్టులే

- సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి


అనభేరి విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి

భగత్‌నగర్, సెప్టెంబరు 17 : హైదరాబాద్ సంస్థానంలో నిజాం పాలనకు చర మగీతం పాడింది కమ్యూనిస్టు పార్టీయే అని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి అన్నారు. మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా కరీంనగర్‌లోని సీపీఐ కార్యాలయం ఎదుట జెండాను ఆవిష్కరించారు. అనంతరం సాయుధ పోరాట వీరుడు, సీపీఐ మొదటి కార్యదర్శి అనభేరి ప్రభాకర్‌రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రను వక్రీకరించాలని చూస్తే సీపీఐ పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. నిజాం పాలన నుండి విముక్తి కోసం బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి, మక్దూమ్ మొహియుద్దీన్‌లు తెలంగాణ సాయుధ పోరాటానికి సెప్టెంబర్ 11న పిలుపునిచ్చారన్నారు. ఆ పిలుపునందుకుని వేలాది మంది తరలి వచ్చి వీరోచిత పోరాట ఫలితంగానే హైదరాబాద్ సంస్థానాన్ని నిజాం భారత దేశంలో విలీనం చేశాడన్నారు. పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పొనగంటి కేదారి, కొయ్యడ సృజన్, కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, జాగీరు సత్యనారాయణ, బుచ్చన్నయాదవ్, బోయిని తిరుపతి, పైడిపల్లి రాజు, కిన్నెర మల్లవ్వ, తాళ్లపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుతో వ్యక్తి మృతి

చిగురుమామిడి, సెప్టెంబరు 17 : మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన పోలవేణి శ్రీనివాస్ (48) అనే వ్యక్తి మంగళవారం పాము కాటుతో మృతి చేందినట్లు ఎస్సై బండి రాజేశ్ తెలిపారు. శ్రీనివాస్ ఉదయం తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. కరెంటు మోటరు పెట్టేందుకు వెళుతుండగా పాము కాటు వేసింది. కుటుంబసభ్యులు శ్రీనివాస్‌ను చికిత్స నిమ్మితం కరీంనగర్‌కు తరలించారు. వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. శ్రీనివాస్ భార్య పోలవేణి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఎల్‌ఎల్‌బీ నాలుగో సెమిస్టర్ ఫలితాలు విడుదల

గణేశ్‌నగర్, సెప్టెంబరు 17 : శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో ఆగస్టు 2024లో నిర్వహించిన ఎల్‌ఎల్‌బీ నాలుగో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను మంగళవారం ఎస్‌యూ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎస్‌వీ శ్రీరం గప్రసాద్ విడుదల చేశారు. ఫలితాలు యూనివర్సిటీ వెబ్‌సైట్ www.satavahana.ac.inlZ చూసుకోవచ్చని తెలిపారు.

అంజన్న సన్నిధిలో భక్తుల సందడి


కొండగట్టులో క్యూలైన్‌లో వస్తున్న భక్తులు

మల్యాల, సెప్టెంబరు 17 : కొండగట్టు అంజనేయస్వామి సన్నిదానం మంగళవారం భక్తులతో సందడిగా మారింది. వేలాదిగా భక్తులు కొండపైకి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో అభిషేక పూజలు జరిపారు. అనంతరం బేతాళడు, శ్రీరాములవారికీ పూజలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఈవో రామకృష్ణరావు, ఏఈవో అంజయ్య, పర్యవేక్షకులు హరిహరనాథ్ పర్యవేక్షించారు.

- 30న తలనీలాల టెండర్లు

కొండగట్టు అంజనేయస్వామి దేవస్థానం పరిధిలో పోగు చేసే తలనీలాలకు ఈనెల 30న టెండర్లు నిర్వహిస్తున్నట్లు ఈవో రామకృష్ణరావు తెలిపారు. మూడుసార్లు టెండర్లు నిర్వహించినప్పటికీ కాంట్రాక్టర్ల కుమ్మక్కుతో వేలం పెరగ కుండా వాయిదా పడుతూ వస్తున్న టెండర్‌ను మరోసారి కూడా 30న హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

క్రైం కార్నర్

గణపతి నిమజ్జన ఊరేగింపులో గొడవ..

- ఇందిరానగర్‌లో ముగ్గురికి కత్తిపోట్లు
- ఐదుగురి అరెస్టు


నిందితుల అరెస్టు చూపిస్తున్న సీఐ ఇంద్రసేనారెడ్డి

కోల్‌సిటీ, సెప్టంబరు 17: గోదావరిఖని ఇందిరానగర్ వద్ద సోమవారం రాత్రి గణపతి నిమజ్జన ఊరేగింపులో వివాదం చోటు చేసుకుంది. ఊరేగింపులో ఇందిరానగర్‌కు చెందిన బాగ్ విష్ణు, అజర్, గోపాల్ అర్కిట్, వీర్ల సృజన్ తదితరులు రామాంజనేయ బార్ వద్ద నృత్యాలు చేస్తుండగా గాంధీనగర్‌కు చెందిన కాకినట్ల మణికంఠ అలియాస్ మణి, గడ్డం అరుణ్ కుమార్ అలిసాయ్ సోనులు అటువైపుగా వచ్చారని, ఇందిరానగర్‌కు చెందిన విష్ణు, మరో ఇద్దరు వ్యక్తులతో గొడవ పడ్డారన్నారు. అనంతరం మణికంఠ, అరుణ్ కేసీఆర్ కాలనీకి చెందిన తాళ్లపల్లి మహేంద్ర, బోడ కౌశిక్ అలియాస్ సిద్ధు, బోడ కార్తికేయలతో కలిసి వచ్చి కత్తులతో గణపతి ఊరేగింపులో ఉన్న ఇందిరానగర్ యువకులపై హత్యాయత్నం చేసినట్టు సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఈ ఘటనలో విష్ణు, గోపాల్, సృజన్‌లకు గాయాలయ్యాయన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేశామని, మణికంఠ, మహేంద్ర, అరుణ్ కుమార్‌లను మంగళవారం అరెస్టు చేసినట్టు ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. కార్తికేయ, కౌశిక్‌లు పరారీలో ఉన్నట్టు తెలిపారు. ఘటన జరిగిన వెంటనే నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన ఎస్‌ఐ రమేష్, కానిస్టేబుళ్లు తీట్ల శ్రీనివాస్ తదితరులు సీఐని అభినందించారు.

సింగరేణి కార్మికుడి మృతిపై కుమారుడి ఫిర్యాదు

- తల్లి, సోదరిపైనే అనుమానం..
- విచారణ జరుపుతున్న పోలీసులు

కోల్‌సిటీ, సెప్టెంబరు 17 : గోదావరిఖని ఐబీ కాలనీలో సోమవారం సింగరేణి కార్మికుడు బానోత్ హరిసింగ్ మృతిపై అనుమానాలున్నాయని, తన తల్లి దస్లి, సోదరి సునీత కారణం కావచ్చని, హరిసింగ్ కుమారుడు వెంకటేష్ పోలీసులకు మంగళవారం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేశారు. హరిసింగ్ మృతదేహంపై గాయాలు ఉండడం, మెడ చుట్టూ బలమైన గాయం ఉండడంతో పోలీసులు పలు కోణాల్లో విచారణ జరుపుతున్నారు.

రూ. 1.68 లక్షల నగదు చోరీ

కథలాపూర్, సెప్టెంబరు 17 : మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ నుంచి డ్రా చేసి బైక్‌లో పెట్టిన రూ 1.68 లక్షలను గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం ఎత్తుకెళ్లారు. ఎస్సై నవీన్ కథనం ప్రకారం... తుర్తికి చెందిన పురె గంగనర్సయ్య అనే రైతుకు రుణమాఫీ కాగా ఆ డబ్బులను డ్రా చేసుకున్నాడు. ఆ డబ్బులు బైక్‌లో పెట్టి కొంత దూరంలో ఉన్న బేకరీకి వెళ్లారు. కొంతసేపటికి వచ్చి చూసే సరికి డబ్బులు మాయమయ్యాయి. దీంతో రైతు లబోదిబోమని స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. చుట్టుపక్కన ఉన్న సీసీ ఫుటేజీలను పోలీసులు పరిశీలిస్తున్నారు.

మోటార్ వైర్ల చోరీ

భీమారం, సెప్టెంబరు 17: భీమారం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ పంపుసెట్లను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్తున్నారు. దమ్మన్నపేట, మన్నెగూడెం, కట్లకుంట, భీమారం గ్రామాల రైతులు మోటార్లు బిగించుకుని వ్యవసాయానికి నీరు వాడుతున్నారు. రాత్రి వేళ సమయాల్లో వ్యవసాయ పంపుసెట్ల మోటార్ వైర్లతో పాటు కాపర్ వైరును దొంగలు ఎత్తుకెళ్తున్నారు. రైతులు ఉదయాన్నే పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లి చూడగా ఫ్యూజులు తీసివేసి వైరు కత్తిరించుకుపోవడంతో రైతులు ఒక్కసారిగా షాక్‌కు గురవుతున్నారు. వరి పంటసాగు సమయంలో ఇలా జరుగడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరచూ కాపర్ వైరును దొంగలు ఎత్తుకెళ్లడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దొంలను పట్టుకుని కఠినంగా శిక్షించాలని రైతులు కోరుతున్నారు.

బైక్‌లు ఢీకొని ఇద్దరికి గాయాలు

చందుర్తి, సెప్టెంబర్ 17: చందుర్తి మండలం ఎన్గల్ గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు, గ్రామస్థుల కథనం ప్రకారం.. వేములవాడ రూరల్ మండలం హన్మాజీ పేటకు చెందిన గడ్డం కిషన్‌రెడ్డి ఎనగల్ గ్రామం వైపు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా, చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన నేదురి ఎల్లయ్య ద్విచక్ర వాహనంపై వేములవాడ వైపు వెళ్తూ ఎనగల్ శివారులో ఎదురెదురుగా ఢీకొన్నారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

పిచ్చి కుక్క దాడిలో..

కోనరావుపేట, సెప్టెంబర్ 17 : కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో మంగళవారం పిచ్చి కుక్క దాడి చేయగా ఇద్దరు చిన్నారులు గాయపడ్డారు. కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో పుల్కం జలంధర్, తిక్కల ఝాన్సీ ఇంటి ముందు ఆడుకుంటుండగా పిచ్చికుక్క దాడిచేసి గాయపరిచింది. వెంటనే గమనించిన గ్రామస్థులు చిన్నారులను కాపాడారు. వైద్యం నిమిత్తం కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

కేశనపల్లిలో డీజే సీజ్

ముత్తారం సెప్టెంబర్ 17: మండలంలోని కేశనపల్లిలో సోమవారం రాత్రి అనుమతిలేకుండా డీజే సౌండ్ బాక్స్‌లు ఏర్పాటు చేయడంతో పోలీసులు వాటిని సీజ్ చేశారు. సోమవారం నిమజ్జన ఊరేగింపు జరుగుతుండగా గ్రామానికి చెందిన ఓ పార్టీ మాజీ ప్రజాప్రతినిధి అనుమతి లేకుండా డీజే సౌండ్ బాక్స్‌లు ఏర్పాటు చేసి మహిళలను చూస్తూ అసభ్యకరంగా వ్యవహరించాడు. దీంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో డిజే సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ నరేష్ తెలిపారు.



ఇందిరాభవన్‌లో జెండా ఆవిష్కరించిన విప్ లక్ష్మణ్‌కుమార్



రాయికల్ తహసీల్దార్ కార్యాలయంలో ..



కోరుట్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

జగిత్యాల అగ్రికల్చర్, సెప్టెంబర్ 17: జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరాభవన్‌లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హాజరయ్యారు. విప్ లక్ష్మణ్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

●జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి, బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. పోలీసు గౌరవ వందనం నడుమ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అడిషనల్ ఎస్పీ భీమ్‌రావు, డీఎస్పీ రఘుచందర్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ అరిఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్‌లు కిరణ్, రామకృష్ణ, వేణు, తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

●జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో బల్దియా చైర్‌పర్సన్ అడువాల జ్యోతి ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.

●జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో జిల్లా శాఖ కార్యాలయంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బోగ శశిధర్ అధ్యక్షతన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

●తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ పెన్షనర్స్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో ఆయా కార్యాలయాల్లో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు.

రాయికల్: రాయికల్ పట్టణంలో తహసీల్దార్ ఖయ్యూం, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్, ఎంపీడీవో చిరంజీవి జాతీయ జెండాలను ఎగురవేశారు. రాయికల్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, ప్రధానోపాధ్యాయులు గట్టు రమేష్, నవర్సయ్య, చెరుకు మహేశ్వర శర్మ, రజిత, లక్కాడి రాజిరెడ్డి, పుర్రె శ్రీనివాస్ పాల్గొన్నారు.

కథలాపూర్ : మండల పరిషత్, సెర్ప్ కార్యాలయం, సింగిల్ విండో కార్యాలయాల ఎదుట జాతీయ జెండాలను ఎగుర వేశారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు, సింగిల్ విండో చైర్మన్లు, ఏపీఎం నరహరి, సీసీలు అశోక్, అంజయ్య, విజయలక్ష్మీ, రాజు, సిబ్బంది, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజు ఉన్నారు.

జగిత్యాల అర్బన్: ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల అర్బన్ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేకాధికారి రాజ్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రామ్మోహన్ జెండాను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీ డీవో రమాదేవి, టీపీ దయాకర్ పాల్గొన్నారు.

కొడిమ్యాల : ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో పతాకావిష్కరణ అధికారులు చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో స్వరూప, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు రమేష్, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో జ్యోతి, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అధికారులు పతాకావిష్కరణ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణగౌడ్, మహిపాల్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, నసీరొద్దీన్, గంగయ్య, సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు పాల్గొన్నారు.

మల్యాల : వ్యవసాయ సహకార సంఘాలలో చైర్మన్లు జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో స్వాతి, తహసీల్దార్ మునీంధర్ విండో చైర్మన్లు రాంలింగారెడ్డి, సాగర్‌రావు, మధుసూదన్‌రావు నాయకులు ఆనందరెడ్డి, ఆదిరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. కొండగట్టు అంజనేయ స్వామి దేవస్థానం కార్యాలయం వద్ద ఈవో రామకృష్ణరావు జెండా ఎగురవేశారు.

బీర్‌పూర్: బీర్‌పూర్ మండలంలో తహసీల్దార్ ముంతాజుద్దీన్, మండల ప్రత్యేకధికారి చెక్రు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామక్రిష్ణలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఎంపీడీవో లచ్చాలు, డీప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీవో రామకృష్ణ రాజు, ఆర్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వెల్గటూర్ : మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా జరిగాయి. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాకాలను ఎగురవేశారు. తహసీల్దార్ శేఖర్, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎస్సై ఉమాసాగర్, ఏఎంసీ చైర్‌పర్సన్ గోపిక జితేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్, ఏపీఎం చంద్రకళ జాతీయ పతాకాలను ఎగురవేశారు.

మెట్‌పల్లి రూరల్ : మెట్‌పల్లి మండల ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా అధికారులు గౌరవ వందనం చేశారు. ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణ, ఎపీవో తిరుపతిరావు, సిబ్బంది పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్ : ప్రజాపాలన దినోత్సవం కార్యక్రమంతో ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువై పరిపాలనను అందిస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి అన్నారు. పట్టణంలోని మార్కెట్ కమిటీలో డైరెక్టర్లతో కలిసి ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామకృష్ణ అధికారులతో కలిసి జెండాను ఆవిష్కరించారు.

కోరుట్ల : పట్టణంలోని భీముని దుబ్బ ప్రాంతంలోని కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసి ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను నిర్వహించారు. కమిషనర్ తిరుపతి, తహసిల్దార్ కిషన్‌తో పాటు వివిధ శాఖల అధికారులు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు.



మెట్‌పల్లి మున్సిపల్ కార్యలయంలో ..

మెట్‌పల్లి(ఇబ్రహీంపట్నం) : పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు వార్డులలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనం గా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ రాణవేని సుజాత-సత్యనారయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జెండాలను ఆవిష్కరించారు. మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ కాంగ్రెస్ నాయకులు లింగారెడ్డి, నర్సాగౌడ్, గంగాధర్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో మంగళవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ జి.ప్రసాద్, మండల పరిషత్ కార్యలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్‌లు, వివిధ ప్రభుత్వ కార్యలయలలో ప్రభుత్వ అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి : మండలంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలలో జాతీయ జండాలు ఎగురవేశారు. కార్యక్రమాలలో ఎంపీడీవో ఎ.శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ రవీందర్, ఎంపీవో మహేందర్, వివిద శాఖల అధికారులు, ఉద్యోగులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మల్లాపూర్ : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో మంగళవారం ఆయా శాఖల అధికారులు తమ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేసి ప్రజాపాలన వేడుకలు ఘనంగా జరిపారు. మల్లాపూర్ రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ వీర్‌సింగ్ తివర్ణ పథకంను ఎగురావేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. గ్రామాల్లోని ఖాళీ ప్రదేశాల్లో అధికారులు మొక్కలు నాటి నీరు పట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

జగిత్యాల క్రైం ,సెప్టెంబరు 17 : జిల్లా కేంద్రంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, స్వర్ణకార సంఘ భవనంలో మంగళవారం విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ విగ్రహం వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బోగ శ్రావణి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కథలాపూర్ : సకల సృష్టికి ఆది గురువు విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మలు ఐకమత్యంతో ముందుకు వెళ్లాలని కోరారు. విశ్వకర్మ భగవాన్ చిత్రపటంకు పూల మాలలు వేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బెజ్జారపు ఆంజనేయులు, సంతోష్, శివ, నరేశ్ ఉన్నారు.

రాయికల్: మండలంలోని ఇటిక్యాల గ్రామంలో మంగళవారం విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ యజ్ఞ మహో త్సవాన్ని నిర్వహించారు. విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజోజి సాయిరామ్ చారి, కొడిమ్యాల శంకర్ చారి పాల్గొన్నారు.

మెట్‌పల్లి (ఇబ్రహీంపట్నం) : పట్టణంలోని స్వర్ణకార సంఘం భవనంలో స్వర్ణకార సంఘం నాయకులు మంగళవారం విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్వర్ణకార సంఘం అధ్యక్షులు నాంపల్లి సింహాద్రి, నాయకులు ఇల్లెందుల శ్రీధర్, ఇల్లెందుల కృష్ణమాచారి, మురళి, నర్సయ్య పాల్గొన్నారు.

రాయికల్: రాయికల్ పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర మనుమయ సేవా సం ఘం ఆధ్వర్యంలో మంగళవారం విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా ని ర్వహించారు. విశ్వకర్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధ్యక్షుడుగా జోజి మురళి, ఉపాధ్యక్షుడు సంకోజి శంకర్, ప్రధాన కార్యదర్శి ఎనుగుర్తి శంకర్, క్యాషియ్ గట్టిపెల్లి నరేష్ కుమార్ పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్ : మండలంలోని వెల్లుల్ల గ్రామంలోని సంఘ భవనంలో విశ్వకర్మ చిత్రపటానికి నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాజీ ఎంపీపీ, సంఘం నాయకుడు తొగిటి అంజయ్య, సంఘం అధ్యక్షుడు నరేష్, రమేష్, బ్రహ్మయ్య, అనంతం, మురళీ, పాల్గొన్నారు.

మల్లాపూర్ : మండలంలోని సోమేశ్వర కొండ కింద విశ్వకర్మ జయంతి వేడుకలను కుల సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. మంగళ వారం కుల సభ్యులు విశ్వకర్మ చిత్రపటానికి ప్రత్యేక పూజలు జరిపారు. నాయకులు శ్రీనివాస్, రాజయ్యచారి, సుభాష్, సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

భీమారం: భీమారం మండల కేంద్రంలో మంగళవారం విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటం వద్ద పూజలు చేశారు. సంఘం అధ్యక్షుడు అందె మహేష్, ఉపాధ్యక్షులు బెజ్జారపు అశోక్, బెజ్జారపు విష్ణు, అందె రాములు, శ్రీహరి, బెజ్జారపు అశోక్ పాల్గొన్నారు.

కొడిమ్యాల : మండల కేంద్రమైన కొడిమ్యాల, పూడూర్ గ్రామాల్లోని బ్రహ్మంగారి ఆలయంలో, మండలంలోని పూడూర్, హిమ్మతురావుపేట గ్రామా ల్లో మంగళవారం విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బ్రహ్మంగారి ఆలయం నుంచి బస్టాండ్ వరకు వివిధ గ్రామాలకు చెందిన విశ్వబ్రాహ్మణులు ర్యాలీ నిర్వహించారు.

వెల్గటూర్: విశ్వకర్మ జయంతి వేడుకలను మండల కేంద్రంలో మంగళ వారం ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

రాజీవ్ విగ్రహ ఏర్పాటుపై విమర్శలు సరికాదు

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

జగిత్యాల అగ్రికల్చర్, సెప్టెంబర్ 17: తెలంగాణ సచివాలయ ఆవరణలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటును వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలు సరికాదని ఆ పార్టీ కుంచిత బుద్ధికి నిదర్శనం అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విమర్శించారు. జిల్లా కేంద్రంలో ఇందిరా భవన్‌లో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాచరిక పాలనలో ఉన్న రాజ్యాలన్నీ సెప్టెంబర్ 17న భారత యూనియన్‌లో విలీనం చేసిన ఘనత అప్పటి ప్రధాని నెహ్రూ, హోంమంత్రి పటేల్‌కే దక్కిందన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన సాగే విధంగా ప్రజాపాలన దినోత్సవాన్ని ప్రకటించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే రేషన్ కార్డుల జారీని నిరంతర ప్రక్రి య గా మార్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు సైతం ఇవ్వలేదని విమర్శించారు. ప్రభుత్వం తన బాధ్యతగా రాష్ట్రంలోని ప్రజలందరికీ రూ. 10లక్షల వైద్య సదుపాయం కల్పించడం హర్షణీయం అన్నారు. శాసనసభ, మండలి సమావేశాల్లో గడిచిన పదేళ్లుగా గల్ఫ్ కార్మికులు, వారి కుటుంబాల గొంతుకగా సమస్యలు ప్రభుత్వానికి వినిపించానని అన్నారు. డిసెంబర్ 7 నుంచి గల్ఫ్‌లో మరణించిన కుటుంబాలకు రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత కల్పించేలా ప్రభుత్వ నిర్ణయించడం హర్షణీయం అన్నారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే బీఆర్ఎస్ నాయకులు విమర్శించడం వారి మూర్ఖత్వానికి నిదర్శనం అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని సైతం రానున్న డిసెంబర్ 9న సచివాలయ ఆవరణలో ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. తెలంగాణలో ఉన్న చెరుకు ఫ్యాక్టరీలను తెరిపించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గల్ఫ్ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండాలని ఎమ్మెల్సీ విజ్ఞప్తి మేరకు సీఎం ప్రత్యేక చొరవ చూపించి సమస్యలను పరిష్కరించారని గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, నందయ్య, కొత్త మోహన్, అడువాల జ్యోతి, విజయలక్ష్మీ, దుర్గయ్య, పద్మ, అనిత, జయశ్రీ, సురేంధర్, రాజేంధర్, స్వామిరెడ్డి, చాంద్‌పాషా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి, లక్ష్మణ్‌కుమార్

ఫామ్ హౌజ్ పరిపాలన కావాలా

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కృష్ణారావు

మెట్‌పల్లి, సెప్టెంబరు17(ఇబ్రహీంపట్నం) : రాష్ట్రంలో ఫామ్ హౌజ్ పరిపాలనకు ప్రజలు విముక్తి పలికి కాంగ్రెస్ ప్రభుత్వంను గెలిపించారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ సీఎం రేవంత్‌రెడ్డి పాలనను తప్పుపట్టడం, వ్యక్తిగత విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తమ బీఆర్ఎస్ పార్టీ గతంలో మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌజ్ పాలనతోనే రాష్ట్రం దేశంలో చివరి స్థానంలో నిలిచిందన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాపాలన కొన సాగిస్తున్న సీఎంపై మరోమారు అవాకులు, చవాకులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్‌ను అడ్డుకున్న ఉత్సవ కమిటీ

జగిత్యాల క్రైం, సెప్టెంబరు 17 : జిల్లా కేంద్రంలో వినాయక నిమజ్జన వేడుకల్లో భాగంగా టవర్ వద్ద ఏర్పాటు చేసిన స్వాగత వేదిక వద్ద మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బోగ శ్రావణిని ఉత్సవ కమిటీ సభ్యులు అడ్డుకున్నారు. వేదికపెకిఇ వచ్చేందుకు శ్రావణి ప్రయత్నించడంతో నో ఎంట్రీ అని చెప్పడంతో కాసేపు ఇరువురి మధ్య మాటల యుద్ధం నెల కొంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి సమస్యను సర్దుమనిపించారు.

ఘనంగా గణనాథుని నిమజ్జనం

జగిత్యాల అర్బన్, సెప్టెంబరు 17: జగిత్యాల అర్బన్ మండలంలోని ధరూర్ గ్రామంలో మంగళవారం గణనాథుని నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నవరాత్రులు పూజలు అందుకున్న గణపతి నిమజ్జనం సందర్భంగా యువకులు, మహిళలు, పిల్లలు ఊరేగింపులో దారి పొడవునా చేసిన నృత్యాలు అలరించాయి. గ్రామంలోని శివ సేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాల గణపతి భక్తులను ఆకట్టుకోగా ఉదయం పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

జగిత్యాల అగ్రికల్చర్, సెప్టెంబర్ 17: జిల్లా బీజేపీ కార్యాలయంలో తెలంగాణ విమోచన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల్ల సత్యానారాయణ ఆవిష్కరించారు. బీజేపీ నాయకులు దివాకర్, రమణ, గణేష్, కళావతి, రమేష్, శంకర్, గోపాల్, మమత ఉన్నారు.

●తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక కొత్త బస్టాండ్ చౌరస్తాలో గల సర్దార్ వల్లభాయిపటేల్ విగ్రహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి పూలమాల వేసి, నివాళులు అర్పించారు.

●పట్టణంలోని స్థానిక కొత్త బస్టాండ్ చౌరస్తాలో ఏబీవీపీ ఆధ్వర్యంలో నాయకులు, విద్యార్థులు వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి జెండాను ఆవిష్కరించారు.

రాయికల్: మండలంలోని రామాజీపేట గ్రామంలో మంగళవారం బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పటేల విగ్రహానికి పూల మాలలు వేసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల ప్రధాన కార్యదర్శులు ఆకుల మహేష్, తిప్పిరెడ్డి రాజశేఖర్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు ముత్యంరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కోల శంకర్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు కోల శంకర్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి సాయిరాజ్‌గౌడ్ పాల్గొన్నారు.

కొడిమ్యాల : మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను బీజేపీ మండల అధ్యక్షుడు రేకులపల్లి రవీందర్‌రెడ్డి ఆవిష్కరించారు. బీజేపీ నాయకులు వడ్లకొండ బుచ్చిరాములు, చల్ల శ్రీనివాసరెడ్డి, నాంపెల్లి రాజేశం, అరుణ్‌కుమార్, నాగరాజు, శంకర్, అంజి, అనిల్ ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జనం

కథలాపూర్, సెప్టెంబరు 17 : మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం నవరాత్రులు పూజలందుకున్న గణనాథునికి భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం వినాయకున్ని ట్రా క్టర్లలో పెట్టి సమీప చెరువులు, వరద కాలువలో లంబోదరున్ని నిమజ్జనం చేశారు.

కోరుట్ల రూరల్: మండలంలోని పలు గ్రామాలలో వినాయక నిమజ్జన ఉత్సవాను ఘనంగా నిర్వహించారు. గ్రామాలలో ప్రత్యేకంగా అలంకరించిన ప్రత్యేక వాహనాలలో గణపతి విగ్రహాలను ఉంచి శోభయాత్రగా తీసుకెళ్లి నిమజ్జన జరిపారు.

మల్లాపూర్ : గణేష్ విగ్రహాల నిమిజ్జనం వేడుకలను గ్రామాల్లో ఘనంగా భక్తులు నిర్వహించారు. మంగళవారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో స్వామి వారి విగ్రహాలకు నిర్వహకులు ప్రత్యేక పూజలు జరిపారు. శోభ యాత్రగా స్వామి వారిని గోదావరి, చెరువులు, వాగుల వరకు తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.

మల్యాల: వినాయక నిమజ్జన వేడుకలు రెండవ రోజు మంగళవారం కూడా ఘనంగా జరిగాయి. మల్యాల మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గణేషుడి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి నిమర్జనం చేశారు.

గొల్లపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం గణపతి నిమజ్జన వేడకలను ఘనంగా నిర్వహించారు. మహిళల మంగళహారతుల నడుమ ఆయా చెరువులు, కుంటలు వద్దకు శోభాయాత్రగా తీసుకెళ్లారు. అనంతరం నిమజ్జనం చేశా రు.

బీర్‌పూర్ : మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం వినాయక నిమజ్జనోత్స వాలు ఘనంగా జరిగాయి. మండలంలోని పలు గ్రామాలలో నిర్వాహకులు వైభవంగా వినాయక నిమజ్జనోత్సవాలను నిర్వహించారు. భక్తులు నృత్యాలు చేస్తూ వినాయకుడిని నిమజ్జనం చేశారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం

మెట్‌పల్లి, సెప్టెంబరు17(ఇబ్రహీంపట్నం) : సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహ స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహ ఆవిష్కరణను వ్యతిరేకిస్తూ మంగళవారం పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ జిల్లా అధ్య క్షులు క్షీరాభిషేకం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ రాణవేని సుజాత-సత్యనార యణ, వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ధర్మపురి: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్మపురి మండల కేంద్రంలో తెలం గాణ తల్లి విగ్రహానికి మంగళవారం క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఆకుల రాజేష్, కౌన్సిలర్ సయ్యద్ యూనస్, స్తంభంకాడి మహేష్, ఎండీ షబ్బీర్, సయ్యద్ అసిఫ్, గడ్డం బాలరాజు పాల్గొన్నారు.

కథలాపూర్ : మండలంలోని పలు గ్రామాల్లో తెలంగాణతల్లి విగ్ర హాలకు బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, మాజీ ఎంపీపీ జవ్వాజి రేవతి, మాజీ వైస్ ఎంపీపీ గండ్ర కిరణ్‌రావు, సింగిల్ విండో చైర్మన్ దాసరి గంగాధర్, వైస్ చైర్మన్ మోహన్‌రెడ్డి ఉన్నారు.



తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

సంక్షిప్తం

నియామకం

కథలాపూర్: మండలంలోని పెగ్గెర్లకు చెందిన పూంద్ర లవకుమార్‌నురెడ్డి జాగృతి సంఘ జిల్లా అధ్య క్షుడిగా నియమించారు. ఈ మేరకు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గుట్లంగారి మాధవరెడ్డి, రాష్ట్ర అధ్య క్షుడు ఎడ్ల ఉప్పల్‌రెడ్డి నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

అన్నదానం

జగిత్యాల అర్బన్: జగిత్యాల మండలం లక్ష్మీపూర్‌లోని కొత్తవాడ బ్లూబాయ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద నిర్వాహకులు మంగళవారం అన్నదానం నిర్వహించారు. గణనాథుడికి పూజలు, వివిధ రకాల ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.

పరామర్శ

ఎండపల్లి: మండలంలోని ముంజంపల్లిలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం పరామర్శించారు. ఆయన వెంట పాలకుర్తి మాజీ ఎంపీపీ అనసూర్యరాంరెడ్డి, సింహాచలం జగన్, మల్లేశం ఉన్నారు.

స్వచ్ఛతాహీ సేవ ప్రారంభం

మెట్‌పల్లి రూరల్: మెరుగైన పారిశుధ్యం ద్వారానే గ్రామాలు స్వచ్ఛగా రూపుదిద్దుకొంటాయని మండల వైద్యాధికారి అంజిత్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని జగ్గ సాగర్, వెల్లుల్ల, రామలచ్చక్కపేటలతో పాటు పలు గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఎంపీవో మహేశ్వర్‌రెడ్డి, ఎపీవో తిరుపతిరావు, కార్యదర్శులు నారయణ, ప్రశాంత్, సోని, వైద్య, పంచాయతీ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం..

మెట్‌పల్లి రూరల్: మెట్‌పల్లి తహసీల్దార్‌గా శ్రీనివాస్ ఇటీవల బాధ్యతలు స్వీకరించడంతో మండలంలోని కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానిం చారు.

గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు అభినందనీయం..

కోరుట్ల రూరల్: గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడం అభినందనీయమని సీఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెన్నమనేని శ్రీనివాస్‌రావు అభిప్రాయపడ్డారు. గల్ఫ్ దేశంలో ఇబ్బంది పడుతున్న బాధితులను గల్ఫ్ జేఏసీ చైర్మెన్ గుగ్గిల్ల రవిగౌడ్, జనరల్ సెక్రెటరీ గల్ఫ్ జేఏసీ పరికి పండ్ల స్వదేశ్‌లతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకపోగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి ఆ దిశగా అడుగులు వేసి సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కృషి చేసినట్లు తెలిపారు.

మెట్‌పల్లి.(ఇబ్రహీంపట్నం): గల్ఫ్ కార్మికులకు అండగా నిలుస్తు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి గల్ఫ్ కార్మికులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించడంపై సంతోషం వ్యక్తం చేస్తూ మంగళవారం పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణరావుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం ఇందిర చౌక్ వద్ద కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ బొరిగం రాజు, వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

పోషణ ఖర్చులు ఇప్పించాలి..

మెట్‌పల్లి రూరల్: మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన ఏనుగు రాజు అనే వృద్ధురాలికి తన కుమారుడి నుంచి పోషణకు ఖర్చులు ఇప్పించాలని కోరినా ఎవరూ పట్టించుకోవడం లేదని మం గళవారం ఆర్డీవో కార్యాలయం ముందు వృద్ధురాలు ఆవేదన వ్యక్తం చేసింది. తన కొడుకు నుంచి తన పోషణ ఖర్చులకు డబ్బులు ఇప్పించాలని వేడుకున్నా సమస్య పరిష్కారం కాలేదని వాపోయింది. సమస్య పరిష్కరించాలని అధికారులను రాజు కోరింది.

మెట్‌పల్లి(ఇబ్రహీంపట్నం) : పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యలయంలో మంగళవారం భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీజేపీ పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

కోరుట్ల : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో నేటి పోరాటాలు ముందుకు కొనసాగాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు అన్నారు. మంగళవారం పట్టణంలోని సి. ప్రభాకర్ భవనం, మున్సిపల్ కార్యలయ సమీపంలో కార్మికులతో కలిసి సాయిధ పోరాట ఉత్సవాలను నిర్వహించారు.